

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం



ఆదివారం, 17 మార్చి 2024





# ఆంధ్రుల ఆవేదన గళం..

# ప్రజా గళం

* వైసీపీ పాలనలో ఇబ్బందిపడిన అన్ని వర్గాలూ సభకు తరలిరావాలి
* మూడు పార్టీలదీ విజయవంతమైన కలయిక
* రాష్ట్రం కోసం పోరాటంలో ప్రతి ఒక్కరూ పాలుపంచుకోవాలి
* వైసీపీ విముక్త ఆంధ్రప్రదేశ్ దగ్గర్లోనే ఉంది
* గుంటూరులో ప్రజాగళం సభ సమన్వయ సమావేశంలో జనసేన పీఏసీ ఛైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్
* ప్రజా గళం సభతో వైసీపీ పాలనకు ఫుల్ స్టాప్: బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి శ్రీ వినోద్ తావడే

శతఘ్ని న్యూస్: అయిదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్ర ప్రజలంతా పడిన ఆవేదనలను బలంగా వినిపించే గళంగా ''ప్రజాగళం'' బహిరంగ సభ చరిత్రలో నిలిచిపోతుందని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్ గారు అన్నారు. అన్ని వర్గాల్లో గూడు కట్టుకున్న ప్రజా వ్యతిరేకతను ఈ సభ ద్వారా తెలియజేస్తామన్నారు. చిలకలూరిపేట సమీపంలోని బొప్పూడి వద్ద ఆదివారం జనసేన, బీజేపీ, తెలుగుదేశం పార్టీల ఆధ్వర్యంలో నిర్వహించబోయే ప్రజాగళం బహిరంగసభ సమన్వయంపై శనివారం మూడు పార్టీల ముఖ్య నాయకుల సమావేశం గుంటూరులో జరిగింది. ఈ సందర్భంగా శ్రీ మనోహర్ గారు మాట్లాడుతూ ''2014 ఎన్నికల్లో విజయం సాధించిన మూడు పార్టీల కాంబినేషన్ మరోసారి రాష్ట్ర భవిష్యత్తు కోసం పునరావృతమయింది. కచ్చితంగా భారీ విజయం సాధించబోతున్నాం. రాష్ట్ర ప్రగతి, అభివృద్ధి సాధనే ధ్యేయంగా వైసీపీ విముక్త రాష్ట్రాన్ని సాధించి తీరుతాం. ప్రజా గళం సభ ద్వారా ఎన్నికల శంఖారావాన్ని పూరించబోతున్నాం. ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారు రాష్ట్ర భవితకు దిశానిర్దేశం చేస్తారు. ఇప్పటికే సభకు అన్ని ఏర్పాట్లు తుది దశకు చేరుకున్నాయి. పలు కమిటీలతో ఎక్కడా ఇబ్బంది లేకుండా సభను నిర్వహించేలా ఏర్పాట్లు చేస్తున్నాం. మూడు పార్టీల నాయకులు చక్కగా సభ విజయవంతానికి తమ వంతుగా కృషి చేస్తున్నారు. ఎలాంటి లోటుపాట్లు లేకుండా సభను విజయవంతం చేసేలా ప్రణాళిక రూపొందిస్తున్నాం.

* విధ్వంసకర వైసీపీ పాలనకు చరమగీతం పాడుదాం: శ్రీ వినోద్ తావడే

ఈ సందర్భంగా బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి శ్రీ వినోద్ తావడే గారు మాట్లాడుతూ ''ఎన్నికల నోటిఫికేషన్ నేడు రానుంది. దీని తర్వాత ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారు పాల్గొనబోయే మొదటి సభగా ప్రజాగళం సభ నిలిచిపోతుంది. ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తును నాశనం చేసిన వైసీపీ పాలనకు అంతా కలిపి చరమగీతం పాడాల్సిన అవసరం ఉంది. అవినీతితో నిండిన వైసీపీ పాలనకు ఈ సభతో ఫుల్ స్టాప్ పడుతుంది. ఆంధ్రప్రదేశ్ ప్రజలు రాజకీయాల్లో చైతన్యవంతులు. వైసీపీ అయిదేళ్ల పాలన చూసిన తర్వాత వారు వచ్చే ఎన్నికల్లో తగిన నిర్ణయం వెలువరిస్తారు. రాష్ట్ర భవిష్యత్తును బంగారంగా చేసేందుకు మూడు పార్టీలు కలిసి వచ్చే ఎన్నికల్లో పనిచేయడం సంతోషం. పూర్తి సమన్వయంతో ముందుకు వెళ్లాల్సిన సమయం ఇది. దీన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకొని, ప్రజాగళం సభను విజయవంతం చేద్దాం'' అన్నారు.

* ప్రజాగళం సభ ఎన్నికల సన్నద్ధ సభ: శ్రీమతి దగ్గుబాటి పురందేశ్వరి



ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీమతి దగ్గుబాటి పురందేశ్వరి గారు మాట్లాడుతూ ''ఆంధ్రప్రదేశ్ కు ఉజ్వల భవిష్యత్తు ఉండాలనే లక్ష్యంతో ఏర్పడిన ప్రజా పొత్తు ఇది. దీన్ని రాష్ట్ర ప్రజలంతా ఆశీర్వదించాలి. మూడు పార్టీల కలయిక తర్వాత నిర్వహించబోయే భారీ సభకు ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా తరలి రావాలి. ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారు సభకు తరలి రానున్న నేపథ్యంలో రాష్ట్ర భవిష్యత్తుకు సంబంధించి దిశానిర్దేశం చేస్తారు. అభివృద్ధిలో పూర్తిగా కుంటుపడి పోయిన ఆంధ్రప్రదేశ్ కు తగిన విధంగా చేయూతనిచ్చి మూడు పార్టీలు ముందుకు నడిపించే బాధ్యతను తీసుకున్నాయి. ఎన్నికల నోటిఫికేషన్ నేడు వెలువడనున్న సమయంలో రేపు జరగబోయే ప్రజాగళం సభ ఎన్నికలకు సన్నద్ధ సభగా భావించాలి. మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలు పూర్తి సమన్వయంగా సభను విజయవంతం చేయాలి. ఇప్పటికే అన్నీ ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఇది రాష్ట్ర బంగారు భవిష్యత్తుకు మూడు పార్టీలు వేసే తొలి అడుగుగా భావిస్తున్నాం'' అన్నారు.

* రాష్ట్రాన్ని రక్షించుకుందాం: శ్రీ కె.అచ్చెన్నాయుడు

ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ అచ్చెన్నాయుడు గారు మాట్లాడుతూ ''గత అయిదేళ్ల వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన విధ్వంసం గుర్తులు ఆంధ్ర ప్రదేశ్ ప్రజలకు నిద్ర లేని రాత్రుళ్లు మిగిల్చాయి. కనీసం పాలన తీరుపై మాట్లాడనీయకుండా, స్వేచ్ఛను హరించేలా వైసీపీ పాలన సాగింది. అన్ని వర్గాలూ వైసీపీ పాలనలో ఇబ్బందులు పడ్డాయి. రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన వైసీపీ పాలన నుంచి విముక్తం చేయాలనే లక్ష్యంతోనే పొత్తులు ఏర్పడ్డాయి. అధికారం కోసమో, పదవుల కోసమో పొత్తులు గతంలో పెట్టుకోవడం చూశాం. ఈ మూడు పార్టీల పొత్తు మాత్రం రాష్ట్రాన్ని కాపాడుకోవాలనే ఉన్నతమైన లక్ష్యంతో, రాష్ట్రాన్ని పునర్నిర్మించుకోవాలంటే అంతా కలిసి పనిచేయాలనే తపనతోనే ఏర్పడింది. ఇది ప్రజలు కుదిరించిన పొత్తు. దీనికి ప్రజా మద్దతు ఉంది. ఇక మూడు పార్టీల వారూ పొత్తు గెలుపు కోసం పనిచేయాల్సిన అవసరం ఉంది. కచ్చితంగా వచ్చే ఎన్నికల్లో అధికార పార్టీకి బలంగా జవాబు చెప్పడానికి ప్రజాగళం సభ నుంచి ఎన్నికల శంఖారావం పూరిస్తున్నాం. సభ ఆంధ్రప్రదేశ్ రాజకీయ చరిత్రలో నభూతో అన్నట్లు మిగిలిపోతుంది. రాష్ట్రానికి పట్టిన జగన్ శని వదిలిపోతుంది. అందరికీ స్వేచ్ఛ వస్తుంది. ప్రజాగళం సభను విజయవంతం చేయడానికి మూడు పార్టీలు సమష్టిగా కష్టపడి పని చేయాలి'' అన్నారు.



# శతఘ్ని న్యూస్

SRI TV

జనగళమే మా గళం

ఆదివారం, 17 మార్చి 2024







# బలంగా ప్రజా గళం.. రాష్ట్ర భవితకే ప్రాధాన్యం

* ఎన్నికల షెడ్యూలు విడుదల తరవాత ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ పాల్గొంటున్న తొలి బహిరంగ సభ
* వేదికపై జనసేన అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్, టీడీపీ జాతీయ అధ్యక్షులు శ్రీ చంద్రబాబు నాయుడు
* కోలాహలంగా ప్రజాగళం బహిరంగ సభ ఏర్పాట్లు
* బొప్పూడి దగ్గర సభా ప్రాంగణాన్ని పరిశీలించిన జనసేన పార్టీ పీఏసీ ఛైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్



శతఘ్ని న్యూస్: ఆంధ్రప్రదేశ్ బంగారు భవిత కోసం... అరాచక రాజకీయాలను రాష్ట్రం నుంచి తరిమేయడమే లక్ష్యంగా కూటమి ఆధ్వర్యంలో ఆదివారం జరగబోయే ప్రజాగళం సభకు ఏర్పాట్లు పూర్తి కావచ్చాయి. చిలకలూరిపేట సమీపంలోని బొప్పూడి వద్ద ఆదివారం నిర్వహించబోయే ప్రజాగళం బహిరంగసభకు దేశ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారు, జనసేన అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు, టీడీపీ జాతీయ అధ్యక్షులు శ్రీ చంద్రబాబునాయుడు గారు హాజరు కానున్న నేపథ్యంలో అన్ని ప్రాంతాల నుంచి మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున తరలిరానున్నారు. ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన తర్వాత ప్రధానమంత్రి శ్రీ మోదీ గారు పాల్గొనబోయే మొదటి సభ కావడంతో మూడు పార్టీలు సభను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తుకు, అభివృద్ధికీ బాటలు వేసేలా కూటమి అడుగులు వేస్తుంది.

* పకడ్బందీ ఏర్పాట్లు

అన్ని ప్రాంతాల వారికి అనువుగా ఉండేలా సభాస్థలి, ప్రదేశం ఉండటంతో భారీగా జనసందోహం తరలిరానుంది. ఇక్కడ ఏర్పాట్లను జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్ గారు సమీక్షించారు. శనివారం సాయంత్రం సభా ప్రాంగణానికి వెళ్లి వివిధ కమిటీల సభ్యులతో మాట్లాడి సూచనలు ఇచ్చారు. ఏర్పాట్ల విషయంలో ఎక్కడా రాజీ పడొద్దని, వైద్యుల బృందాన్ని తప్పనిసరిగా అందుబాటులో ఉంచాలని సూచించారు. ఎండలు పెరుగుతున్న నేపథ్యంలో తాగునీరు విరివిగా అందేలా చూడాలన్నారు. మీడియా ప్రతినిధులకు ఇబ్బంది లేకుండా, ఎలాంటి సాంకేతిక సమస్యలు తలెత్తకుండా చూడాలని చెప్పారు. రాష్ట్ర, జిల్లా కార్యవర్గ సభ్యులతో మాట్లాడారు.

## జనసేన-టిడిపి-బిజెపిల ఉమ్మడి ఆత్మీయ సమావేశం



శతఘ్ని న్యూస్: తాడేపల్లి గూడెం నియోజకవర్గ జనసేన-తెలుగుదేశం-భారతీయ జనతా పార్టీల ఉమ్మడి ఆత్మీయ సమావేశంలో ఇరు పార్టీల ఉమ్మడి అభ్యర్థి బొలిశెట్టి శ్రీనివాస్, తెలుగుదేశం ఇంచార్జ్ వలవల బాబ్జీ, బీజీపీ నాయకురాలు బోగిరెడ్డి ఆదిలక్ష్మి పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు భారీగా హాజరవడం జరిగింది.

## బండారు శ్రావణి గెలుపు కోసం అహర్నిశలు కష్టపడతాం: నార్పల జనసేన

శతఘ్ని న్యూస్: సింగణమల, జనసేన-తెలుగుదేశం-బిజెపి కూటమి అభ్యర్థి బండారు శ్రావణిశ్రీని తిరుగులేని మెజారిటీతో గెలిపించుకోవడానికి మా శక్తి వంచన లేకుండా కష్టపడతామని జనసేన నాయకులు శపథం చేశారు. మండల పరిధిలోని నాయన పల్లి గ్రామంలోని శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం నందు ద్విసభ్యకమిటీ సభ్యులు, తెలుగుదేశం నాయకులు ఆలం నరసా నాయడు, వెంకట నరసానాయుడు, ఆకుల ఆంజనేయులు మరియు జనసేన నాయకులతో కలసి ప్రత్యేక పూజలు చేసి కూటమి అభ్యర్థి బండారు శ్రావణి శ్రీ ప్రచారాన్ని ప్రారంభించారు. శ్రావణితో పాటు ప్రచారంలో పాల్గొన్న నార్పల మండలం జనసేన నాయకులు ఇంటింటికి వెళ్లి కూటమి అభ్యర్థి బండారు శ్రావణిని కచ్చితంగా గెలుపించుకోవలన్నారు. శ్రావణి విజయం శింగణమల ప్రజలకు ఎంత అవసరమో ప్రజలకు వివరించారు. ఉమ్మడి మేనిఫెస్టోలోని సూపర్ 6 పథకాలను గ్రామస్తులకు వివరించి అవగాహన కల్పిస్తూ ప్రచారాన్ని సాగించారు. ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చి ఆంధ్రప్రదేశ్ ని 10 సంవత్సరాల వెనక్కి తీసుకువెళ్లిన జగన్మోహన్ రెడ్డిని ఇంటికి పంపించాలని ప్రజల్ని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మరియు జనసైనికులు, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## జనసేన పార్టీ కార్యాలయం ప్రారంభించిన వరికూటి నాగరాజు

శతఘ్ని న్యూస్: కనిగిరి నియోజకవర్గం, హనుమంతునిపాడు మండలం, హనుమంతుని పాడు గ్రామంలో జెండా ఆవిష్కరణ మరియు పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జనసేన పార్టీ కనిగిరి నియోజకవర్గ సమన్వయకర్త వరికూటి నాగరాజు పాల్గొని జెండా ఆవిష్కరణ మరియు కార్యాలయ ప్రారంభోత్సవం చేయడం జరిగినది. తదుపరి మీటింగులో ఈ కార్యక్రమం విజయవంతంగా జరగటానికి కృషి చేసిన జనసేన పార్టీ నాయకులు శానం ఆంజనేయులు మండల సీనియర్ ఆకుపాటి వెంకటరావు, కూడలి మల్లికార్జున, కమలాకర్, మరియు తమ వంతు కృషి చేసిన ప్రతి ఒక్కరిని అభినందించారు. రానున్న రోజుల్లో జనసేన-టిడిపి-బిజెపి కూటమి విజయం తధ్యమని ప్రతి ఒక్కరూ ఒక సైనికుడిలా పనిచేసి ఉమ్మడి అభ్యర్థులను గెలిపించుకోవాల్సిన బాధ్యత ఉందని తెలియజేశారు. అలాగే 17న జరిగే జనసేన-టిడిపి-బిజెపి ఉమ్మడి కూటమి మీటింగ్ విజయవంతం చేయాలని కోరారు. ప్రతి ఒక్కరు తమ తమ పరిధిలోని బూతులు చైతన్యపరిచి కూటమి విజయానికి తమ వంతు కృషి చేయాలన్నారు తదుపరి పార్టీ కార్యాలయానికి సహకరించిన వారిని సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో అక్బర్, కోటంశెట్టి మధు, సాయి కిషోర్, దైవ, నాగేంద్ర, ప్రవీణ్, చంద్ర మరియు జనసైనికులు పాల్గొన్నారు.






# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

ఆదివారం, 17 మార్చి 2024


# క్రియాశీలక సభ్యత్వ ఇన్సూరెన్స్ చెక్కులను అందజేసిన శ్రీమతి బత్తుల వెంకటలక్ష్మి



**సీతానగరం మండలంలో క్రియాశీలక సభ్యత్వ ఇన్సూరెన్స్ చెక్కుల అందజేత**

శతఘ్ని న్యూస్: రాజానగరం, సీతానగరం మండలం రఘుదేవపురం గ్రామంలో జనసైనికుడు బాకూరి సూర్యారావు జనసేన పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనేవారు. ఇటీవల ఆయన హఠాన్మరణంతో వారి కుటుంబం శోకసంద్రంలో మునిగి ఇంటికి పెద్ద దిక్కును కోల్పోయామని బాధపడుతున్న ఆ కుటుంబానికి జనసేన పార్టీ అండగా నిలిచింది. అలాగే సీతానగరం మండలం సింగవరం గ్రామంలో జనసైనికుడు బర్ల వెంకటరావు జనసేన పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనేవారు. ఇటీవల ఆయన హఠాన్మరణంతో వారి కుటుంబం శోకసంద్రంలో మునిగి ఇంటికి పెద్ద దిక్కును కోల్పోయామని బాధపడుతున్న ఆ కుటుంబానికి జనసేన పార్టీ అండగా నిలిచింది. ఇరువురి కుటుంబసభ్యులకు జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ జనసేన పార్టీ కుటుంబసభ్యుల భద్రతకై ప్రవేశపెట్టిన క్రియాశీలక సభ్యత్వ ఇన్సూరెన్స్ 5 లక్షల రూపాయల చెక్కులను శనివారం వారి కుటుంబాలకు అందజేసి జనసేన పార్టీ ఎల్లవేళలా తోడుంటుందని భరోసా కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు, జనసైనికులు పాల్గొన్నారు.

**రాజానగరం మండలంలో క్రియాశీలక సభ్యత్వ ఇన్సూరెన్స్ చెక్కుల అందజేత**

రాజానగరం మండలం, భూపాలపట్నం గ్రామంలో జనసైనికుడు పంతం శ్రీనివాస్ గారు జనసేన పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనేవారు... ఇటీవల ఆయన హఠాన్మరణంతో వారి కుటుంబం శోకసంద్రంలో మునిగి ఇంటికి పెద్ద దిక్కును కోల్పోయామని బాధపడుతున్న ఆ కుటుంబానికి జనసేన పార్టీ అండగా నిలిచింది. జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ జనసేన పార్టీ కుటుంబసభ్యుల భద్రతకై చేపట్టిన క్రియాశీలక సభ్యత్వ ఇన్సూరెన్స్ ను పంతం శ్రీనివాస్ చేయించుకున్నారు. శనివారం వారి కుటుంబానికి జనసేన పార్టీ ఎల్లవేళలా తోడుంటుందని భరోసా కల్పిస్తూ క్రియాశీలక సభ్యత్వ ఇన్సూరెన్స్ 5 లక్షల రూపాయల చెక్కును అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు, జనసైనికులు పాల్గొన్నారు.




## జగన్ రెడ్డి అరాచకపాలన అంతమైంది



శతఘ్ని న్యూస్: గుంటూరు, దేశ వ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమలుకానున్న నేపథ్యంలో రాష్ట్రంలో గత ఐదేళ్లుగా సాగుతున్న వైసీపీ అరాచకపాలన అంతం అయిందని జిల్లా జనసేన పార్టీ అధికార ప్రతినిధి ఆళ్ళ హరి ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావుతోటలోని 60 అడుగుల రోడ్డులోని గాజు గ్లాసు దిమ్మె వద్ద బాణాసంచా కాలుస్తూ స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆళ్ళ హరి మాట్లాడుతూ రాష్ట్రంలో ఎప్పుడైతే వైసీపీ ప్రభుత్వం కొలువుతీరిందో ముఖ్యమంత్రిగా జగన్ రెడ్డి ప్రమాణస్వీకారం చేశారో ఆ క్షణం నుంచి రాష్ట్రానికి దరిద్రం పట్టుకుందన్నారు. వైసీపీ ఆకృత్యాలతో ప్రజలు స్వేచ్ఛను కోల్పోయారన్నారు. ప్రజలిచ్చిన అధికారంతో వైసీపీ నేతలు కన్నుమిన్ను కానకుండా ఎన్నో దూరాగతాలకు, దాష్టీకాలకు పాల్పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా జగన్ రెడ్డి శాడిజానికి రాష్ట్రంలోని ప్రతీఒక్కరూ నరకాన్ని చవిచూసారని, ఎంతోమంది రాష్ట్రం వదిలిపెట్టి వలసలు వెళ్లిపోయారన్నారు. ఈ వైసీపీ దుష్పరిపాలన ఎప్పుడు అంతమవుతుందా అని ప్రజలంతా వేయి కళ్లతో ఎదురుచూసారన్నారు. ఈ రోజుతో అన్ని వర్గాల ప్రజలు హాయిగా ఊపిరి పీల్చుకుంటారని, కంటి నిండా నిద్రపోతారని ఆళ్ళ హరి అన్నారు. మే 13 న జరగనున్న ఎన్నికల్లో జనసేన-బీజేపీ-టీడీపీ, ఉమ్మడి ప్రభుత్వాన్ని ఎన్నుకొని వైసీపీ పాలనలో ధ్వంసమైన రాష్ట్రాన్ని పునర్ణించుకుందామని ప్రజలకు ఆళ్ళ హరి విజ్ఞప్తి చేసారు. రెల్లి యువత అధ్యక్షుడు సోమి ఉదయ్ కుమార్, డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ షర్ఫుద్దీన్, గడ్డం రోశయ్య, మెహబూబ్ బాషా, కోలా అంజి, షేక్ నాజర్ వలి, నందూరి స్వామి, శెట్టి శ్రీను, దాసరి రాము , కుమారస్వామి, బద్రిశెట్టి రాంబాబు, దాసరి రాము తదితరులు పాల్గొన్నారు.

## సాయిబాబా నూతన ఆలయ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో పాల్గొన్న జనసేన నాయకులు



శతఘ్ని న్యూస్: అమలాపురం, భీమనపల్లి - సాయిబాబా నూతన ఆలయ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో పాల్గొన్న జనసేన పార్టీ సీనియర్ నాయకులు కంచిపల్లి అబ్బులు, అమలాపురం రూరల్ మండల అధ్యక్షుడు లింగోలు పండు, నిమ్మకాయల రాజేష్, డాక్టర్ సెల్ రాష్ట్ర కార్యదర్శి కొప్పుల నాగమానస, రీజనల్ కో-ఆర్డినేటర్ కాట్నం విశాలి, కడలి ఈశ్వరి, గొల్లవిల్లి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు అరిగెల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## దొంగ ఓట్లు పోల్ అవకుండా ఉమ్మడి అభ్యర్థి గెలుపునకు కృషిచేయాలి




శతఘ్ని న్యూస్: మదనపల్లి, రాబోయే ఎన్నికలలో ఈ రాష్ట్ర ప్రభుత్వానికి మళ్ళీ అధికారం రాకుండా, దొంగ ఓట్లు పోల్ అవకుండా ఉమ్మడి అభ్యర్థి గెలుపునకు ఎలా పని చేయాలి, పలు రకాల అంశాలపై మదనపల్లి జనసేన పార్టీ కార్యాలయంలో మదనపల్లి జనసేన నాయకులు రామ రామాంజనేయులు సమావేశం నిర్వహించడం జరిగింది. చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీమతి దారం అనిత, జనసేన సీనియర్ నాయకులు దారం హరిప్రసాద్, పట్టణ అధ్యక్షులు నాయిని జగదీష్ బాబు ఈ కార్యక్రమంలో పలు అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో మదనపల్లి జనసేన నాయకులు కోటకొండ చంద్రశేఖర్, కుప్పాల శంకర, అశ్వత్, ధరణి, యాసిన్, గణేష్, సోను, హర్ష, అశోక్, కిరణ్ కుమార్ రెడ్డి, శ్రీనాథ్, గురు, గంగాధర్, శ్రీనివాసులు, సిద్దయ్య, రమేష్ మహిళా నాయకులు శ్రీమతి మల్లికా, రూప బిసి అధ్యక్షులు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## డా.హరిప్రసాద్ ఆధ్వర్యంలో అరణి శ్రీనివాసులుకు అపూర్వ స్వాగతం



శతఘ్ని న్యూస్: తిరుపతి, జనసేన-టీడీపీ-బీజేపీ ఉమ్మడి అభ్యర్థి అరణి శ్రీనివాసులుకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. జనసేన పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు డా పసుపులేటి హరిప్రసాద్ ఆధ్వర్యంలో సింగాల గుంటలో శనివారం తిరుపతి ఉమ్మడి అభ్యర్థి అరణి శ్రీనివాసులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అభ్యర్థి అరణి శ్రీనివాసులు మాట్లాడుతూ ఆధ్యాత్మిక నగరం తిరుపతిని అభివృద్ధి బాట పట్టించాలంటే తమను గెలిపించాలని కోరారు. తమ అధినేత పవన్ కళ్యాణ్ రాష్ట్ర అభివృద్ధి కాంక్షించి టీడీపీ-బీజేపీ లతో కలిసి రాష్ట్రంలో రాక్షస పాలన అంతానికి పూనుకున్నారన్నారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు డా.పసుపులేటి హరిప్రసాద్ మాట్లాడుతూ తమ ప్రార్టీ అధినేత ప్రజల బాగుకోసం మాత్రమే కొన్ని మెట్లు తగ్గారన్నారు. ఉమ్మడి అభ్యర్థి విజయమే రాష్ట్రంలో ఆరాచక పాలనకు చరమగీతం పాడుతుందన్నారు. తమ అధినేత పవన్ కళ్యాణ్ నిర్ణయమే తమకు శిరోధార్యం అన్నారు. అధినేత నిర్ణయించిన వ్యక్తిని తిరుపతి నుంచి గెలిపించి కానుకగా ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు చందు, రాజేష్ యాదవ్, భాను, కృష్ణయ్య, ఆనంద్, కుమార్, దిలీప్ సుబ్రహ్మణ్యం, మధులత, దివ్య, శిరీష, లక్ష్మి, కోకిల, జయంతమ్మ, జనసైనికులు, వీరమహిళలు పాల్గొన్నారు.

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

ఆదివారం, 17 మార్చి 2024





## ఆంధ్రుల ఆవేదనాగళమే ప్రజాగళం




శతఘ్ని న్యూస్: మైలవరం, రెడ్డిగూడెం మండల జనసేన పార్టీ కార్యాలయంలో శనివారం నాడు రెడ్డిగూడెం మండల అధ్యక్షుడు చాపలమడుగు కాంతారావు విలేకరుల సమవేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆదివారం నాడు చిలకలలూరిపేటలో జరగబోయే ప్రజాగళం సభకు జనసేన–టిడిపి–బీజేపీ పార్టీల నాయకులు కార్యకర్తలు అభిమానులు, మండల ప్రజలు పెద్దఎత్తున పాలొని సభను జయప్రదం చేయాలని కోరారు, రేపు జరగబోయే ఈ సభకి ప్రధాని నరేంద్రమోడీ,జనసేనపార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్, టిడిపి అధ్యక్షుడు చంద్రబాబునాయుడు వస్తున్నారు. వీళ్ళు తీసుకున్న ఈ నిర్ణయం ఆంధ్ర రాష్ట్ర భవిష్యత్తు కోసమేనని, ఈ సభతో ఆంధ్రప్రదేశ్ వైసీపీ విముక్త ఆంధ్రప్రదేశ్ గా మారబోతోందని ఈ సభను పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని కోరారు. వైసీపీలో ఇబ్బందులుపడిన అన్నివర్గాల వారు తరలిరావాలని 5 సంవత్సరాల వైసీపీ పాలనలో రాష్ట్ర ప్రజలంతా పడిన ఆవేదనను బలంగా వినిపించే గళంగా ఈ ప్రజాగళం బహిరంగసభ చరిత్రలో నిలిచిపోతుందని, అన్నివర్గాల్లో గూడు కట్టుకున్న ప్రజా వ్యతిరేకతను ఈ సభ ద్వారా తెలియజేస్తామన్నారు. 2014లో విజయం సాధించిన ఈ మూడు పార్టీల కాంబినేషన్ మరోసారి రాష్ట్ర భవిష్యత్తు కోసం పునరావృతమై ఖచ్చితంగా భారీ విజయాన్ని సాధించబోతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు తోట క్రాంతిబాబు, కె.మణికంఠ, కె.రామకృష్ణ, జి.సుధీర్, పి.రమేష్, బి.జె.పి నాయకులు బలగాని గోపి మరియు జనసైనికులు పాల్గొన్నారు.

## ప్రతిభకు దర్పణం – విద్యా, వైజ్ఞానిక ప్రదర్శన: వాసగిరి మణికంఠ



శతఘ్ని న్యూస్: గుంతకల్ పట్టణం, సెయింట్ పాల్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు ఏర్పాటుచేసిన విద్యా, వైజ్ఞానిక ప్రదర్శనను తిలకించిన వాసగిరి మణికంఠ మాట్లాడుతూ పర్యావరణహితాన్ని కోరుతూ ప్రదర్శించిన బాల సైంటిస్టుల ప్రాజెక్టులు ఆలోచింపజేశాయని ముఖ్యంగా చిన్నారులు చేసిన రకరకాల ప్రాజెక్టులు వారి ప్రతిభకు దర్పణం పట్టిందని విద్యార్థుల్లోని సృజనాత్మకతను వెలికి తీసేందుకు వైజ్ఞానిక ప్రదర్శనలు వేదికగా నిలుస్తాయని, విద్యార్థులు నిత్యం బంగారు కలలు కనలని, వాటిని సహకారం చేసుకునేందుకు ప్రయత్నం చేయాలని సూచించి చిన్నారులందరినీ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా కార్యక్రమాల నిర్వహణ కమిటీ సభ్యులు పవర్ శేఖర్ సీనియర్ నాయకులు కసాపురం నందా, కత్తుల వీధి అంజి, ఆటో రామకృష్ణ, అనిల్ కుమార్, అమర్, లారెన్స్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రాభివృద్ధిని కాంక్షించే వారంతా ప్రజాగళం సభలో పాల్గొనాలి: పెంటేల బాలాజి



శతఘ్ని న్యూస్: చిలకలూరిపేట, బొప్పూడి ప్రజాగళం సభ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించబడుతుందని జనసేనపార్టీ సెంట్రల్ ఆంధ్ర కో–కన్వీనర్ పెంటేల బాలాజి అన్నారు. జనసేన–టీడీపీ–బీజేపీ కూటమి ఆధ్వర్యంలో ఆదివారం చిలకలూరి పేట సమీపంలోని బొప్పూడిలో నిర్వహించనున్న చారిత్రాత్మక 'ప్రజాగళం' బహిరంగ సభ ఏర్పాట్లను నాయకులతో కలసి పరిశీలించి వచ్చిన బాలాజి శనివారం ఆయన కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర భవిష్యత్ కోసమే మూడు పార్టీలు పొత్తుపెట్టుకున్నాయని, కుల, మతాలకు అతీతంగా ప్రజలు పొత్తును ఆశీర్వదించాలని కోరారు. రాష్ట్రంలో చంద్రబాబు, పవన్ కల్యాణ్, బీజేపీ నేతృత్వంలో ఏర్పాటయ్యే ప్రజా ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికీ న్యాయం జరుగుతుందని వివరించారు. దుర్మార్గ పాలనను ఇంటికి పంపే సభ ఇదని, ప్రతి కుటుంబాన్ని ఆదుకునే విధంగా కూటమి ప్రభుత్వ పాలన ఉండబోతుందని తెలిపారు. రాష్ట్రంలో సామాన్యుడిని ఇబ్బందిపెట్టే పాలన సాగుతోందని, లక్షల కోట్ల అప్పులు తెచ్చి రాష్ట్రాన్ని అప్పులాంధ్రగా మార్చారని ఆవేదన వ్యక్తం చేశారు. వనరులు దోచుకున్నారు. అభివృద్ధిని అటకెక్కించారని మండిపడ్డారు. ప్రజాస్వామ్య పాలన కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారని, 175కి 175 సీట్లలో కూటమి విజయం సాధిస్తుందన్నారు. చిలకలూరిపేట సభ చరిత్ర సృష్టిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. సభకు హాజయ్యే ప్రజలకు కావాల్సిన రవాణ, భోజనం, తాగునీరు వంటి అన్ని ఏర్పాట్లు చేశారని తెలిపారు. రాష్ట్రాభివృద్ధిని కాంక్షించే వారంతా ప్రజాగళం సభలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## మీసాల రాజు కు మనోధైర్యాన్నిచ్చిన డా.విశ్వక్సేన్



శతఘ్ని న్యూస్: ఎచ్చెర్ల, రణస్థలం మండలం,రణస్థలం జనసైనికుడు మీసాల రాజు ప్రమాదవశాత్తు జరిగిన సంఘటన వలన గాయాల పాలవ్వడం జరిగింది. ఎచ్చెర్ల నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ డా.విశ్వక్సేన్ ఈ విషయం తెలుసుకొని వెంటనే పరామర్శించి రూపాయలు ₹10000 ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రణస్థలం మండల అధ్యక్షులు శ్రీ బస్వ గోవింద్ రెడ్డి, బలరాం, నాయుడు, రమణ, శ్రీమతి స్వప్న జనసైనికులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ విస్తృత స్థాయి సమావేశం

శతఘ్ని న్యూస్: ముమ్మిడివరం జనసేన పార్టీ కార్యాలయం నందు జనసేన పార్టీ పిఏసి సభ్యులు మరియు ముమ్మిడివరం నియోజకవర్గ ఇంచార్జ్ పితాని బాలకృష్ణ ఆధ్వర్యంలో జనసేన పార్టీ నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించడ, జరిగింది. జనసేన పార్టీ కోసం అహో రాత్రులు కష్టించి పనిచేసే ముమ్మిడివరం నియోజకవర్గం ఇంచార్జ్ పితాని బాలకృష్ణ గారికి సముచిత స్తానం కల్పించాలని ముమ్మిడివరం నియోజక వర్గం జన సేన పార్టీ విస్తృత స్థాయి సమావేశం ముక్తకంఠంతో డిమాండ్ చేసింది. ఆయనకు ఎమ్మెల్యేగా పోటీ చేసే అవకాశం కల్పించక పోవడం తమకు తీవ్ర ఆవేదన కలిగించిందని, అయినప్పటికీ నిజమైన జనసైనికులు అయిన తాము తమ నాయకుడు పితాని బాలకృష్ణ పార్టీ అధిష్టానం నిర్ణయానికి, పొత్తు ధర్మానికి కట్టుబడి ఉన్నామని వారు అన్నారు. పితాని బాలకృష్ణకు సత్వరమే న్యాయం జరిగేలా పార్టీ అధిష్టానం స్పష్టమైన హామీ ఇవ్వాలని సమావేశం డిమాండ్ చేసింది. శనివారం పార్టీ విస్తృత స్థాయి సమావేశం పార్టీ ముమ్మిడివరం కార్యాలయంలో జరిగింది. పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు కార్యకర్తలు హాజరై పితాని నాయకత్వానికి మద్దతు పలికారు. పార్టీ పటిష్టత లక్ష్యంగా పితాని చేసిన కృషిని గుర్తించి ఆయన పట్ల సరైన తీసుకోవాలని వారు పార్టీ అధిష్టానం స్పష్టమైన హామీ ఇవ్వాలని కోరారు. అనంతరం పితాని మాట్లాడుతూ ఏ సమస్య లేకుండా పొత్తు ధర్మం పాటిస్తూ కార్యకర్తలు నిబద్ధతతో ఉన్నారని కచ్చితమైన బరోసా అధినాయకుడు నుండి వస్తుందని తాను నమ్ముతున్నానని అన్నారు. ఈ సమావేశంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు గుద్దటి రమాకేశవ బాలకృష్ణ (జమి), రాష్ట్ర జనసేన పార్టీ జాయింట్ సెక్రటరీ జక్కంశెట్టి బాలకృష్ణ (పండు), ఉభయ గోదావరిజిల్లా మహిళా కోఆర్డినేటర్ ముత్యాల జయలక్ష్మి, జిల్లా సంయుక్త కార్యదర్శి తాళ్లూరి ప్రసాద్, తాళ్లరేవు మండల అధ్యక్షులు అత్తిలి బాబురావు, కాట్రేనికోన మండల అధ్యక్షులు మోకా బాల ప్రసాద్, ఐ పోలవరం మండల అధ్యక్షులు మద్దింశెట్టి పురుషోత్తం, ముమ్మిడివరం మండల అధ్యక్షులు దూడల స్వామి, ముమ్మిడివరం నగరపంచాయితీ అధ్యక్షులు కడలి కొండ, సర్పంచ్ లు రంబాల రమేష్, పుణ్యమంతుల సూరిబాబు, ఎమ్పిటిసిలు ఉండ్రు సత్యనారాయణ, లంకెలపల్లి జమి, ముమ్మిడివరం కాపునాడు అధ్యక్షులు గుద్దటి విజయ్, తాళ్లరేవు కాపునాడు అధ్యక్షులు సుంకర చంద్రం, ఐ పోలవరం మండల కాపునాడు అధ్యక్షులు పెమ్మిరెడ్డి సత్యనారాయణ, వి.ఆర్.ఎన్.బి. ప్రసాద్, సానబోయిన వీరభద్రరావు, మచ్చా నాగబాబు, సంసాని పాండురంగారావు, పిల్లి గోపి, మట్టపర్తి శంకర్, యలమంచిలి బాలరాజు, విత్తనాల అర్జున్, పెమ్మాడి గంగాద్రి, వైదాడి దశరద్ మొదలగు జనసేన నాయకులు, కార్యకర్తలు, వీరమహిళలు, అభిమానులు పాల్గొన్నారు.




## జనసేన-టిడిపి-బిజెపి ప్రజాగళం సభపై ఉమ్మడి సమావేశం




శతఘ్ని న్యూస్: నంద్యాలలో టిడిపి, జనసేన,బిజెపి ప్రజాగళం సభ పై జనసేన కార్యాలయంలో ఉమ్మడి సమావేశం నిర్వహించారు. సమావేశానికి టిడిపి, జనసేన, బిజెపి నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్, జనసేన కన్వీనర్ విశ్వనాథ్, పిడతల సుధాకర్, పబ్బతి రవి మాట్లాడుతూ సీఎం జగన్ కు ఇవే చివరి ఎన్నికలని, జగన్ రోజులు లెక్కపెట్టుకో కేవలం 40 రోజులు మాత్రమే తర్వాత నువ్వు చంచల్ గూడ జైల్ కు వెళ్లాల్సిందేనని ఎద్దేవా చేశారు. ప్రజా గళం సభకు నంద్యాల నుండి భారీ ఎత్తున ప్రజలు పాలొని విజయవంతం చేయాలనీ పిలుపునిచ్చారు. రాష్ట్రంలో చంద్రబాబును, నంద్యాలలో ఫరూఖ్ ను భారీ మెజారిటీతో గెలిపించి రాక్షస పాలనను అంతం చేయాలని ప్రజలని కోరారు.

SRI TV
# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

ఆదివారం, 17 మార్చి 2024




# కనిగిరిలో జనసేన జెండా ఆవిష్కరించిన వరికూటి నాగరాజు



*** జిల్లెల్ల పాడు గ్రామంలో జనసేన జెండా ఆవిష్కరణ**

శతఘ్ని న్యూస్: కనిగిరి నియోజకవర్గం, వెలిగండ్ల మండలం, జిల్లెల్ల పాడు గ్రామంలో వెలిగండ్ల మండల అధ్యక్షులు ప్రవీణ్ కుమార్ మరియు లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కనిగిరి నియోజకవర్గ సమన్వయకర్త వరికూటి నాగరాజు పాల్గొని జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు వెంకటరెడ్డి, నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు ఇంద్రభూపాల్ రెడ్డి మండల టిడిపి నాయకులు చిలకల వెంకటేశ్వర్లు, కర్నాటి భాస్కర్ రెడ్డి జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కమిటీ సభ్యులు మాదాసు రమేష్, జిల్లా కార్యదర్శి రహమల్లా, ప్రోగ్రాం కమిటీ కార్యదర్శి రామిశెట్టి సునీల్ కుమార్, పిసిపల్లి మండల అధ్యక్షులు రాజు, పామూరు మండల అధ్యక్షులు ఏడుకొండలు, కనిగిరి మండలం అధ్యక్షులు ఇండ్ల రమేష్, లాయర్ అనీల్, ఉల్లిపాయలు సుబ్బారాయుడు, శానం ఆంజనేయులు, వలి, హరినాథ్, మురళి, విష్ణు నారాయణ, అశోక్, చెన్నారాయుడు, చరణ్, భవాని, ప్రసాద్, సురేష్, రాహుల్, ఓం నారాయణ, జనసైనికులు జనసేన నాయకులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.



*** పామూరు గ్రామంలో జనసేన జెండా ఆవిష్కరణ**

కనిగిరి నియోజకవర్గం, పామూరు మండలం, పామూరు గ్రామంలో గుత్తి బ్రదర్స్ ఆధ్వర్యంలో ఆర్టీసీ బస్టాండ్ వద్ద మరియు ఒకటవ వార్డు తూర్పు వీధి నందు మరియు మమ్మీ డాడీ సెంటర్ వద్ద జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వరికూటి నాగరాజు పాల్గొని జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రహీముల్లా, పామూరు మండల అధ్యక్షులు ఏడుకొండలు సెంట్రల్ ఆంధ్ర కమిటీ సభ్యులు మాదాసు రమేష్, ప్రోగ్రాం కమిటీ కార్యదర్శి సునీల్, కనిగిరి మండల అధ్యక్షులు రమేష్ మరియు గుత్తి మహిత్, బాబురావు, మధు, రాజా, నాగేంద్ర, గుత్తి రాజా, చిన్న అంజి, దేగ సూర్యనారాయణ, రాయుడు, చరణ్, కంచర్ల వంశి, మరియు ఒకటవ వార్డు జనసేన వీర మహిళలు, జనసైనికులు జనసేన అభిమానులు, మెగా అభిమానులు పాల్గొన్నారు.

## ముద్రగడను ప్రశ్నించిన కుంటిమద్ది జయరాం రెడ్డి



శతఘ్ని న్యూస్: అనంతపురం, ముద్రగడ పద్మనాభం మీరు వైసిపి పార్టీలో చేరినందుకు మీకు అభినందనలు తెలియజేస్తున్నాం. మీరు మీ ముసుగు తొలగించుకొని మీ నిజస్వరూపాన్ని మాకు చూపినందుకు ఆనందిస్తున్నాం. స్వయానా మీరు ప్రెస్ మీట్ లో, వైసిపి పార్టీ ఆవిర్భావంలో నేను కూడా ఒక ఫౌండర్ నే కొన్ని అనివార్య కారణాలవల్ల ఇంతకాలం వైసిపి పార్టీకి, జగన్ మోహన్ రెడ్డికి సేవ చేయలేకపోయానని సెలవిచ్చారు. మీరు ఇప్పుడు వైసీపీ నాయకులు కదా మీకు చిత్తశుద్ధి ఉంటే ఇప్పుడు బహిరంగ లేఖలు రాయండి జగన్మోహన్ రెడ్డికి, కాపు కార్పొరేషన్ కి ప్రతి సంవత్సరం 2000 కోట్లు ఇస్తామన్నాడు ఎందుకు ఇవ్వలేదు? మీరు జగన్మోహన్ రెడ్డి గారు కాపులకు వివరించగలరా? వైసిపి అధికారంలోకి వచ్చిన నాటి నుండి కేంద్రం ఇచ్చిన ఓబీసీ కోటాలో కాపులకు ఎందుకు రిజర్వేషన్ అమలు చేయలేదో తెలపగలరా? ఈ మధ్యకాలంలో మీరు జ్యోతిష్య శాస్త్రం నేర్చుకున్నట్లున్నారు. జనసేన క్లోజ్ అంటున్నారు? ఇంకా 30 ఏళ్లకాలం జగన్మోహన్ రెడ్డి సీఎంగా ఉంటారు చరిత్ర సృష్టిస్తారని చెబుతున్నారు? ఐదేళ్లకే రాష్ట్ర ప్రజల బతుకులు అల్లకల్లమయ్యాయి? సొంత కోటరీ ఏర్పరచుకొని దందాలు చేస్తూ రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన జగన్మోహన్ రెడ్డి ఇంకా ముఖ్యమంత్రిగా ఎందుకు కొనసాగాలో మీరు తెలియజేయవలసిందిగా విజ్ఞప్తి. బిజెపి పార్టీలోకి నన్ను ఆహ్వానించారని ప్రత్యేక హోదా ఇవ్వండి? పోలవరాన్ని మీరే కంప్లీట్ చేయండి? స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపండి? అని అడిగాను అని చెబుతున్నారు, చాలా సంతోషం. ఇప్పుడు మీరు వైసిపి నాయకులు కదా మీరు మీ జగన్మోహన్ రెడ్డి జరగబోయే ఎన్నికల మేనిఫెస్టోలో ఈ అంశాలు పొందుపరచగలరా? 2019 ఎన్నికల ముందు జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీల్లో ప్రధాన హామీలైన పై అంశాలు ఈ ఐదేళ్ల కాలంలో ఎందుకు పూర్తి చేయలేదో సెలవివ్వగలరా? మా కుటుంబం ప్రత్యక్ష రాజకీయాల్లోకి 1962 నుంచి ఉంది, నాటినుండి నేటి వరకు కేవలం 5% కాపులే మాకు సహకారాన్నందించారు? మిగతా కాపులంతా మాకు సహకరించలేదని చెప్తున్నారు? అందుకేనా మీరు మంత్రిగా ఉన్నప్పుడు మా ఇంటిలోకి కాపులకు ప్రవేశం లేదని ఇంటి ముందు బోర్డు పెట్టారు? అందుకేనా కాపు ఉద్యమాన్ని మీరు మధ్యలో వదిలేశారు? అందుకేనా మీరు గతంలో ప్రజారాజ్యానికి, నేడు జనసేన పార్టీకి సహకారాన్ని అందించకుండా విషం వెళ్లగక్కుతున్నది. జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ని పదేపదే సినిమా వాడని హేళన చేస్తున్నావ్? జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ జనసేన పార్టీని స్థాపించి గత పది సంవత్సరాలుగా జనసేన పార్టీ సిద్ధాంతాలు, ఆశయాల సాధన కోసం జనసేన పార్టీ నడుపుతున్న మహోన్నతమైన వ్యక్తి, రాష్ట్ర భావితరాల భవిష్యత్తు కోసం విలువలతో కూడిన రాజకీయం చేస్తున్నారని తెలుసుకోండి. మీలాగా వ్యక్తిగత స్వార్ధ రాజకీయ ప్రయోజన కోసం పనిచేసే వ్యక్తి కాదని తెలుసుకోండి. జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ మీ ఇంటికి వచ్చి ఉంటే? అప్పుడు పవన్ కళ్యాణ్ మీకు సినిమా వాడు కాకుండా? స్వచ్ఛమైన రాజకీయ నాయకుడులాగా కనపడి ఉండేవాడా? అని అనంతపురం జిల్లా జనసేన ఉపాధ్యక్షులు లాయర్ కుంటిమద్ది జయరాం రెడ్డి ప్రశ్నించారు.

## ముత్యాల కామేష్ తో సమావేశమైన కొలుసు పార్థసారథి



శతఘ్ని న్యూస్: నూజివీడు నియోజకవర్గ జనసేన ముఖ్య నాయకులు పవన్ కళ్యాణ్ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ముత్యాల కామేష్ తో నూజివీడు నియోజకవర్గ తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థి మాజీ మంత్రివర్యులు ఎమ్మెల్యే కొలుసు పార్థసారథి సమావేశం అయ్యారు. నూజివీడు నియోజకవర్గం నుండి వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో తన అభ్యర్థిత్వానికి మద్దతు ఇవ్వాలని కోరడం జరిగింది. నూజివీడు నియోజకవర్గంలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, పవన్ కళ్యాణ్ అభిమానులు తనకు సంపూర్ణ మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గంలో ఉన్న సమస్యలు అని పరిష్కరిస్తానని, ప్రతినిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటానని ఉమ్మడి కృష్ణాజిల్లాలోనే అభివృద్ధి విషయంలో వెనకబడి ఉన్న నూజివీడుని అభివృద్ధి చేసే బాధ్యత తన భుజస్కందాలపై వేసుకుంటాను అని జనసేన నాయకులకు సారధి హామీ ఇచ్చారు. గత నాలుగున్నర సంవత్సర కాలంగా నూజివీడు నియోజకవర్గం లొ ప్రజల తరఫున అధికారులను ప్రశ్నిస్తు సమస్యలు పరిష్కారం కోసం పోరాటాలు చేస్తూ చిత్తశుద్ధిగా జనసేన పార్టీ గొంతుకై పనిచేస్తున్న ముత్యాల కామేష్ ని ప్రత్యేకంగా అభినందించారు. తన స్వగృహానికి వచ్చిన కొలుసు పార్ధసారధిని ఘనంగా సత్కరించి నూజివీడు జనసేన నాయకులను సారధికి పరిచయం చేశారు. ఈ కార్యక్రమంలో నూజివీడు పట్టణ టిడిపి అధ్యక్షులు మలిశెట్టి జగదీష్, నూజివీడు పట్టణ మాజీ అధ్యక్షులు నూతక్కి వేణు, క్లస్టర్ ఇంచార్జ్ మండా శీను, 28 వ వార్డ్ టీడీపీ అధ్యక్షులు రాయి రంగారావు, ఏలూరు జిల్లా తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి తుమ్మల ఆది, ముసునూరు మండలం టిడిపి అధ్యక్షులు నూజివీడు మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ దేవినేని డైలారం, 28వ వార్డు జనసేన నాయకులు దద్దనాల శివ, జనసేన సోషల్ మీడియా నాయకులు ముమ్ములనేని సునీల్ కుమార్, నూజివీడు మండల జనసేన పార్టీ ఉపాధ్యక్షులు ఇంటూరి చంటి, నూజివీడు పట్టణ తెలుగు యువత ఉపాధ్యక్షులు దారుగా జగదీష్, వేణు బేకరీ అధినేత కొన్నంగుంట వేణు, కాపు సంఘము నాయకులు బండారు శివ, యాదవ సంఘం నాయకులు తొందురు రాజు, ఆర్యవైశ్య సంఘం నాయకులు కుక్కడపు అనిల్, పెనమలూరు నియోజకవర్గ కాపు సంఘం నాయకులు కోప్పరాజు సురేష్, నందనంతోట జనసేన నాయకులు మందపాటి ఖుషి తదితరులు పాల్గొన్నారు.


## జనసేన-టిడిపి-బిజెపి ముఖ్య నాయకుల సమావేశం



శతఘ్ని న్యూస్: కళ్యాణదుర్గం, జనసేన-టిడిపి-బిజెపి పార్టీల పొత్తులో భాగంగా కళ్యాణదుర్గం నియోజకవర్గం ఉమ్మడి అభ్యర్థి అయిన అమిలినేని సురేంద్రబాబు ఆహ్వానం మేరకు కళ్యాణదుర్గం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ బాల్యం రాజేష్ మరియు కళ్యాణదుర్గం బిజెపి అసెంబ్లీ కన్వీనర్ ముప్పూరి దేవరాజు ఆధ్వర్యంలో కళ్యాణదుర్గం నియోజకవర్గం ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు అధ్యక్షతన కళ్యాణదుర్గంలో టిడిపి క్యాంప్ ఆఫీస్ ప్రజావేదిక వద్ద మొట్టమొదటిసారిగా జనసేన-టిడిపి-బిజెపి ముఖ్య నాయకులు సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి ఉమ్మడి అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు మాట్లాడుతూ రాబోయే శాసనసభ ఎన్నికల్లో కళ్యాణదుర్గం నియోజకవర్గంలో జనసేన-టిడిపి-బిజెపి మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలు అనుసరించాల్సిన ఉమ్మడి కార్యాచరణ గురించి చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ తరపున కళ్యాణదుర్గం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ బాల్యం రాజేష్ గారితో పాటు జిల్లా కార్యదర్శులు లక్ష్మీనరసయ్య, పట్టణ అధ్యక్షులు, 5 మండలాల అధ్యక్షులు, వీరమహిళలు, మండల కమిటీ సభ్యులు, జనసైనికులు పాల్గొన్నారు.

శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

ఆదివారం, 17 మార్చి 2024




# ఉమ్మడి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం: శ్రీమతి లోకం మాధవి



శతఘ్ని న్యూస్: నెల్లిమర్ల, ఈ రోజు ఉదయం భోగాపురం మండలంలోని, కౌలవాడ పంచాయతీలో జనసేన-తెలుగుదేశం-బిజెపి ఉమ్మడి అభ్యర్థి శ్రీమతి లోకం మాధవి గడపగడపకు పర్యటించి స్థానికులతో మాట్లాడారు. ఈ సందర్భంగా మాధవి మాట్లాడుతూ జనసేన-తెలుగుదేశం-బిజెపి ఉమ్మడి ప్రభుత్వాన్ని స్వాగతించాలని, రాష్ట్రాన్ని తిరిగి అభివృద్ధి గాడిలో పెట్టాలి అంటే అది ఈ కూటమితోనే సాధ్యమని, నెల్లిమర్ల నియోజకవర్గంలో "గాజు గ్లాసు" గుర్తుపై ఓటు వేసి తమ మద్దతు తెలియజేయాలని కోరారు అలాగే కౌలవాడలో ఉన్నటువంటి సమస్యలపై తాను పరిష్కార దిశగా అడుగులు వేస్తానని తమ బిడ్డలకు బంగారు భవిష్యత్తు ఇచ్చే బాధ్యత తను తీసుకుంటానని లోకం మాధవి తెలియజేశారు. అలాగే నెల్లిమర్ల మండలంలోని కొత్తపేట పంచాయతీలో పర్యటించిన శ్రీమతి లోకం మాధవి ప్రతి ఒక్కరితో మాట్లాడి వారి సమస్యలను స్వయంగా తెలుసుకున్నారు. ప్రతి ఒక్కరూ ఏకతాటిపైకి వచ్చి ఈ ప్రభుత్వాన్ని గద్దదింపాలని ప్రజలకు పిలుపునిచ్చారు. నెల్లిమర్ల నియోజవర్గాన్ని పారిశ్రామిక అభివృద్ధి దిశగా తీసుకువెళ్తానని, రోజుకు వర్గంలోని యువతకి ఉద్యోగాలు ఉపాధి అవకాశాలు కల్పిస్తానని మాటిచ్చారు.







# బేతపూడి గ్రామంలో జనంలోకి జనసేన



శతఘ్ని న్యూస్: నరసాపురం నియోజకవర్గం, కంసాలి బేతపూడి గ్రామంలో జనంలోకి జనసేన కార్యక్రమం నిర్వహించి ప్రజా సమస్యలు తెలుసుకుంటున్న నరసాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి బొమ్మిడి నాయకర్. ఈ సందర్భంగా నాయకర్ మాట్లాడుతూ కంసాలి బేతపూడి గ్రామంలో మంచినీటి సమస్య బాగా ఉంది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జక్కం బాబ్జి, వలవల నాని, ఆకన చంద్రశేఖర్, బందెల రవీంద్ర, గుబ్బల మార్రాజు, గంటా కృష్ణ, తోట నాని, బెల్లంకొండ నాయుడు, కూనపరెడ్డి రామక్రిష్ణ, రావూరి సురేష్, పోలిశెట్టి గణేశ్వరరావు, సముద్రాల సత్యవాణి, పులి భుజంగరావు, పులపర్తి రాంబాబు, బళ్ల హనుమంతు, పోలిశెట్టి నళిని, మైలా శివ, ఎలుబండి సత్య, ఒడుగు గంగరాజు, కొల్లాబత్తుల వెంకటేశ్వరరావు, జవ్వాది దుర్గాప్రసాద్(చిన్న), బెల్లపు గోకర్నేశ్వరరావు, ఏలుబండి సాయిబాబు, సముద్రాల శ్రీనివాస్, ఏలుబండి దుర్గాప్రసాద్, పాలి బాబులు మరియు నియోజకవర్గ జనసేన, టీడీపీ, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు.

# ప్రజాగళం బహిరంగ సభను విజయవంతం చేయాలి



శతఘ్ని న్యూస్: మైలవరం, స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో జనసేన పార్టీ మైలవరం మండల అధ్యక్షులు శీలం బ్రహ్మయ్య మాట్లాడుతూ ఈనెల 17వ తేదీన ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు చిలకలూరిపేట వద్ద బొప్పూడి గ్రామంలో నిర్వహిస్తున్న ప్రజాగళం బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సభ ద్వారా జనసేన-బిజెపి-టిడిపి పార్టీల బలం నిరూపించాలని, దీనికి మూడు పార్టీల కార్యకర్తలు లక్షలాదిగా ఈ సభలో పాల్గొనాలని కోరారు. మైలవరం నుండి బస్సులు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. కార్యకర్తలు అందరూ కూడా తన మొబైల్ నెంబర్ 9951340338ని సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా వస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి అఖండ స్వాగతం పలకాలని, ముఖ్యంగా జనసేన కార్యకర్తలు అందరూ కూడా ఈ ప్రజాగళం బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ రాష్ట్రంలో జరిగే 2024 సార్వత్రిక ఎన్నికల్లో కూటమి విజయం సాధించటం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.ఈ రాష్ట్రంలో జరుగుతున్న అరాచక పాలనకు చమర గీతం పాడాలంటే పొత్తులు తప్పవని వ్యాఖ్యానించారు.2014 సంవత్సరంలో జరిగిన సార్వత్రిక ఎన్నికల కంటే భారీ మెజారిటీతో కూటమి విజయం సాధించటం తథ్యమని ధీమా వ్యక్తం చేశారు.

# పవన్ కళ్యాణ్ గెలుపు చారిత్రక అవసరం: జ్యోతుల శ్రీనివాసు



శతఘ్ని న్యూస్: పిఠాపురం, జనసేనపార్టీ 11వ ఆవిర్భావదినోత్సవం సందర్భంగా జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ మంగళగిరిలో గల జనసేనపార్టీ కేంద్రకార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ పిఠాపురం నియోజవర్గం నుండి శాసనసభ్యునిగా జనసేన-టిడిపి-బిజెపి పార్టీల ఉమ్మడి అభ్యర్థిగా పోటీ చేయనున్నట్లు ఆయన ప్రకటించారు. ఈ సందర్భంగా జ్యోతుల శ్రీనివాసు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ పిఠాపురం నియోజవర్గం నుంచి పోటీ చేయటం ఎంతో ఆనందదాయకమని స్వాగతించదగ్గ విషయమని జ్యోతుల శ్రీనివాసు తెలియజేశారు. ఈ సందర్భంగా పిఠాపురం నియోజకవర్గంలో పిఠాపురం రూరల్ మండలం, గొల్లప్రోలు మండలం,ఉప్పాడ కొత్తపల్లి మండలం, పిఠాపురం మున్సిపాలిటీ, గొల్లప్రోలు నగర పంచాయతీ పరిధిలోని ప్రతి ఇంటికి 20 వేల కరపత్రాలను పిఠాపురం నియోజకవర్గంలో శాసనసభ్యునిగా పవన్ కళ్యాణ్ గెలుపు చారిత్రక అవసరం అనే హెడ్డింగ్ తో ప్రింట్ చేయించి గ్రామ, గ్రామాన పిఠాపురం నియోజకవర్గం నందు పంచిపెట్టాలని ఉద్దేశంతో శనివారం రైతులకు సంబంధించిన పిఠాపురం పశువుల సంత నందు పవన్ కళ్యాణ్ ఆదర్శ భావాలతో ఉమ్మడి తూర్పుగోదావరిజిల్లా జనసేనపార్టీ కార్యదర్శి జ్యోతుల శ్రీనివాసు గత 86 వారాల నుండి ఉచితంగా ప్రతి శనివారం నాడు పశువుల సంత రోజున రైతులకు ఉచితంగా మధ్యాహ్నం నీరు, భోజన సదుపాయం కల్పించే చోటు, కలియుగ అన్నపూర్ణ మాత శ్రీమతి డొక్కాసీతమ్మ అన్న సదుపాయ కేంద్రం వద్ద రైతులచే పాంప్లెట్లను పంపిణీ కార్యక్రమం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జనసేనపార్టీ కార్యదర్శి జ్యోతుల శ్రీనివాసు ప్రారంభింపజేశారు. ఈ సందర్భంగా జ్యోతుల శ్రీనివాసు మాట్లాడుతూ గౌరవనీయులైన పిఠాపురం నియోజకవర్గం ఓటరు మహాశయులంతా కూడా ఆలోచించి ఆదర్శభావాల ఉన్నా పవన్ కళ్యాణ్ ని శాసనసభ్యునిగా గెలిపించుకొనుటకు ప్రతి ఒక్క ఓటరు కూడా గ్లాసు గుర్తుకు ఓటేయాలని ఆయన ఓటరు మహాశయులను కోరిప్రార్థించారు. అదేవిధంగా జనసైనికులు, జనసేన నాయకులు, వీర మహిళలు కూడా పిఠాపురం నియోజకవర్గం నందు గల ప్రతి ఓటర్ని కలిసి పవన్ కళ్యాణ్ కి గ్లాసు గుర్తుపై ఓటు వేయమని అభ్యరించి పవన్ కళ్యాణ్ గెలుపు కోసం కృషి చేయాలని ఆయన ఈ సందర్భంగా అక్కడికి విచ్చేసిన రైతులకు, జనసైనికులకు, జనసేన కార్యకర్తలకు,నాయకులకు,వీర మహిళలకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పిఠాపురం జనసేన నాయకులు అల్లం కిషోర్, అమజాల సుబ్బారావు, అల్లాడ కన్నారావు, వీరమహిళలు బంగారు లక్ష్మి, ముత్యాల భువనేశ్వరి, అల్లం రాజేశ్వరి, ముత్యాల అను, రాయవరపు శారదా, అల్లం సామాలమ్మ, జనసైనికులు గుళ్ళ తేజ, నక్కా మణికంఠ, బోడపాటి కనకరాజు, అల్లం శ్రీనువాసు, బండి శివ, జ్యోతుల నానాజీ, సఖినాల లచ్చబాబు, విప్పర్తి శ్రీను, విప్పర్తి కృపాకర్, జ్యోతుల నాని తదితరులు పాల్గొన్నారు.